క్లుప్తంగా

పరామర్శ



మాజీ సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్ మాజీ సర్పంచ్ ఎండీ. రహీమొద్దీన్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. తాడికల్‌లో విద్యుదాఘాతంతో మృతిచెందిన క్రాంతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, సర్పంచ్ కిషన్‌రావు, చైర్మన్ మలహాల్ రావు, సతీశ్‌రెడ్డి, సంపత్ ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని కందుగుల గ్రామం దత్తాత్రేయ స్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని చదును చేసి ఆక్రమణకు పాల్పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామస్తులు పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పడిదం ప్రభావతి, కార్యదర్శికి, తహసీల్దార్ కోమల్‌రెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ పడిదం పద్మ, ఉపసర్పంచ్ బెల్లి రాజయ్య, కట్కూరి నాగరాజు, వీహెచ్‌పీ అధ్యక్షుడు ఎలగందుల ప్రభాకర్, రావుల రాజిరెడ్డి, రాజిరెడ్డి, కాసర్ల శివారెడ్డి, ముప్పు మహేశ్, చిట్యాల గణపతి, చిట్యాల రాజు పాల్గొన్నారు

శంకుస్థాపన



గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి

శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ భవనానికి జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత, ఎంపీడీవో బషీరొద్దీన్, ఎంపీటీసీ లక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి తహసీల్దార్‌గా జయంత్



జయంత్

చిగురుమామిడి: మండల తహసీల్దార్‌గా జింక జయంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ముబీన్ అహ్మద్ కలెక్టరేట్‌లోని లా అండ్ ఆర్డర్ సెక్షన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఇల్లందకుంట తహసీల్దార్‌గా సురేఖ



తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఇల్లందకుంట: మండల నూతన తహసీల్దార్‌గా సురేఖ పదవి బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఇంతకుముందు విధులు నిర్వహించిన మాధవి ఠాకూర్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు.

ప్రొసీడింగ్ అందజేత

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని చెల్పూర్‌లోని శివాలయం శిథిలావస్థకు చేరుకుంది. గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి ఉత్సవాల కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి హాజరుకాగా సమస్యను విన్నవించారు. దీనికి స్పందించిన ప్రభుత్వ విప్ ఆలయ అభివృద్ధికి రూ. 25 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీని నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణమూర్తి శర్మ, బస్మాంగి శంకరయ్య, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

'సుడా' నిధులతో అభివృద్ధి

- ఐదు గ్రామాల్లో కొనసాగుతున్న పనులు
- రూ.కోటి 20 లక్షలు మంజూరు
- సీసీరోడ్లు, ఓపెన్ జిమ్స్, వీధి దీపాల ఏర్పాట్లు
- నిధుల మంజూరుపై హర్షం



వెలిచాలలో సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు

రామడుగు: మండలంలో సుడా (శాతావాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) నిధులతో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఐదు గ్రామాలకు తొలిసారిగా రూ.కోటి 20 లక్షల నిధులు మంజూరు కావడంతో పలు అభివృద్ధి పనులను గ్రామాల్లో చేపట్టారు.

మండలంలో 23 గ్రామాలు..

రామడుగు మండలంలో 23 గ్రామాలుండగా వీటిలో ఐదు గ్రామాలు సుడా పరిధిలోకి వెళ్లడంతో ఈ గ్రామాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. సుడా పరిధిలోని వెలిచాల, వెదిర, దేశరాజ్‌పల్లి, కొక్కెరకుంట, కిష్టాపూర్ గ్రామాల్లో రూ.కోటి 20 లక్షలతో ఆభివృద్ధి పనులు చేపడుతున్నారు.

వెలిచాలలో..

మండలంలోని వెలిచాల గ్రామానికి సుడా నిధుల కింద రూ. 55 లక్షలు మంజూరుకాగా రెండు సీసీరోడ్లు నిర్మాణం చేస్తున్నారు. ఒకటి రూ.40 లక్షలు, మరొకటి రూ.15 లక్షలతో నిర్మాణం చేపట్టగా ఈ పనులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు ప్రారంభించారు.

వెదిరలో..

వెదిర గ్రామంలో సుడా నిధులు రూ.15 లక్షలు మంజూరుకావడంతో ఈ నిధులతో గ్రామంలో వాకింగ్ ట్రాక్, వీధి దీపాలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నారు. కాగా నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు.

దేశరాజ్‌పల్లి..

దేశరాజ్‌పల్లిలో సుడా నిధుల ద్వారా రూ. 10లక్షలతో వీధి దీపాలు, రూ. 10 లక్షలతో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయనున్నారు.

కొక్కెరకుంటలో...

కొక్కెరకుంట గ్రామంలో సుడా నిధుల కింద మంజూరైన రూ. 5 లక్షలతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

కిష్టాపూర్‌లో..

సుడా పరిధిలో ఉన్న కిష్టాపూర్ గ్రామంలో రూ. 3 లక్షలతో కిష్టాపూర్ నుండి వెదిర గ్రామ పరిధిలోని వెంకటగిరి (రామడుగు వెళ్లే ప్రధాన రహదారి) వరకు వీధి దీపాలు, రూ. 4 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నారు.

వెలిచాల మాత్రమే..

మండలంలోని ఐదు గ్రామాలకు సుడా నిధులు మంజూరు కాగా వెలిచాలలో మాత్రమే అధికారులు సీసీరోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. కాగా వెదిర, దేశరాజ్‌పల్లి, కొక్కెరకుంట, కిష్టాపూర్ గ్రామాలకు నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. అధికారులు త్వరగా పనులను చేపట్టి ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌లను అందుబాటులోకి తీసుకురావాలని యువకులు కోరుతున్నారు.

'సీసీ' పనులు పూర్తవుతున్నాయి



తొలిసారిగా మా గ్రామానికి రూ. 55 లక్షలు సుడా ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో రెండు సీసీరోడ్లు పనులు చేపట్టాం. పనులు దా దాపుగా పూర్తి కావస్తున్నాయి. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సుడా చైర్మన్ రామకృష్ణారావుకు కృతజ్ఞతలు.

– వీర్ల సరోజన – ప్రభాకర్‌రావు, సర్పంచ్, వెలిచాల

పనులు ప్రారంభించాలి



సుడా పరిధిలో గ్రామ పంచాయతీ ఉండడంతో గ్రామానికి అభివృద్ధి పనుల కోసం తొలిసారి గా రూ.15 లక్షలు మంజూరయ్యాయి. వీటితో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ని ర్మాణం చేపట్టేందుకు అధికారులు ప్ర తిపాదనలు తయారు చేశారు. పనులు ఇంకా ప్రా రంభం కాలేదు. అధికారులు త్వరగా పనులు పూర్తిచేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

– నాగుల రాజశేఖర్ గౌడ్, వీడీసీ చైర్మన్, వెదిర

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర : పల్లెల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, పల్లెప్రగతి ద్వారా గ్రామాల్లో సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని ముప్పిడి నర్సయ్యపల్లి, లింగంపల్లి, చర్లపల్లి (ఆర్), చర్లపల్లి (ఎన్), లక్ష్మీదేవిపల్లి, ఇస్లాంపూర్, తాడిజర్రి, చిన్నాచంపల్లి గ్రామాల్లో రూ. కోటి 80 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పయనిస్తున్న పల్లెలు

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: రాష్ట్రంలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని మక్తపల్లిలో దాదాపు. 20 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లె ప్రగతితో గ్రామాల్లో సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. మిషన్ భగీరథ నీటితో పల్లెల్లో తాగునీటి సమస్య తీరిందన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ చొరవతో పల్లె ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం నూతన గ్రామ పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపుజ చేశారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

పల్లె ప్రగతితో మారిన రూపురేఖలు

- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి



మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో పల్లెల రూపురేఖలు మారిపోయాయని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సింగాపూర్, చెల్పూర్‌లో పల్లెప్రగతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. సింగపూర్‌లో జరిగిన పల్లె ప్రగతి ఉత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

జమ్మికుంట: పల్లె ప్రగతి ద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్, పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆయా గ్రామాల్లో పల్లె ప్రగతి దినోత్సవాలను జరుపుకున్నారు. అంకుషాపూర్‌లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. జెండా ఆవిష్కరించి పంచాయితీ కార్మికులను సన్మానించారు. నూతన పంచాయితీ భవనానికి రూ.20 లక్షల నిధుల మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యామ్, ఎంపీడీవో కల్పన, సర్పంచ్ రాజిరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో..

వీణవంక: మండలంలోని రెడ్డిపల్లిలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జీపీ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎంపీపీ రేణుక, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాడ సాదవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు మదుసూదన్ రెడ్డి, చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, ముదిగంటి శ్యాం సుందర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.



మాదాపూర్‌లో సిబ్బందిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గొడిశాల సర్పంచ్ లత



వివిధ వేషధారణలతో చిన్నారులు

గ్రామ గ్రామాన 'పల్లె ప్రగతి'

మానకొండూర్/తిమ్మాపూర్/గన్నేరువరం/శంకరపట్నం/చొప్పదండి/రామడుగు/గంగాధర/సైదాపూర్ : పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మానకొండూర్, హుజూరాబాద్, చొప్పదండి నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని జీపీ కార్యాలయాల్లో పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులతో సాధారణ సమావేశాలు నిర్వహించి పల్లె ప్రగతిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, నిధుల వివరాలు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. పల్లెప్రగతిలో అందించిన ట్రాక్టర్లను అలంకరించి గ్రామాల్లో తిప్పారు. పల్లెప్రగతి ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ర్యాలీలు తీశారు. డీజే, కోలాటం, బతుకమ్మ, బోనాలు, ప్లకార్డులతో, వివిధ కుల సంఘాల పనిముట్లతో, విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామాల పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందించారు. రేణికుంటలో నిర్వహించిన పల్లెప్రగతి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రియాంక పాల్గొన్నారు. పల్లె ప్రగతి అమలు తీరును వివరించారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

జమ్మికుంట: గూడు కోసం ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని గుడిసె వేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 120 గజాలను రెగ్యులర్ చేసి, రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేపట్టాలని అన్నారు. ఈనెల 19న తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 18 నుంచి 27వరకు సీపీఎం పార్టీ నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, చెల్పూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర



పూజలు చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టులో గురువారం పెద్దమ్మ జాతర ఘనంగా జరిగింది, అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ వేర్వేరుగా దర్శనం చేసుకున్నారు. ముదిరాజ్ కమిటీ సభ్యులు సన్మానించారు. ధర్మారంలో గ్రామ దేవతల ప్రతిష్టాపనలో డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బస్వయ్య, మహిళా అధ్యక్షురాలు పద్మ , నాయకులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై అంజయ్య

రామడుగు: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎస్సై అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో గతనెల 1 నుంచి జూన్ 7 వరకు నిర్వహించిన సమ్మర్ హ్యాండ్‌బాల్ కోచింగ్ క్యాంప్ బుధవారం రాత్రి ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ పంజాల ప్రమీల, మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోచ్‌లు వెంకటేశ్, ఎన్. ప్రభాకర్, ఆశాలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

'బీఎస్పీ నాయకులను బెదిరించడం తగదు'

చొప్పదండి: బీఎస్పీలో చేరిన నాయకులను బీఆర్ఎస్ నాయకులు బెదిరించడం తగదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్లల కనుకరాజు అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని కోనేరుపల్లి గ్రామానికి చెందిన దళిత బంధు లబ్ధిదారులు బీఎస్పీ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారన్నారు. కొంకటి శేఖర్, జన్ను స్వరూప, మాంకాలి తిరుపతి, నల్లాల రాజేందర్, వేల్పుల అనూష, మనోహర్, పవన్ కళ్యాణ్, విద్యాసాగర్, రోహిత్, క్రిష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ పద్మజ

సైదాపూర్: మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనానికి గురువారం సర్పంచ్ బొడిగె పద్మజ భూమి పూజ చేశారు. ఆకునూర్ గ్రామ పంచాయతీ నుంచి నూతనంగా గ్రామ పంచాయతీగా ఏర్పడిన వెంకటేశ్వర్లపల్లి పంచాయతీ కార్యాలయం బీసీ కమ్యూనిటీ భవనంలో కొనసాగుతోంది. సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ అనిత, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో సురేందర్, ప్రత్యేక అధికారి జ్యోతి, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పోచమ్మకు బోనాలు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో పోచమ్మ బోనాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈయేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



చిన్నారులతో ఉపాధ్యాయులు

గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సర్పంచ్ ముస్కు కరుణాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇశ్రాత్ మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలను పంపించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ శారద, ఆశావర్కర్ పుష్పలత, చిన్నారులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులతో పాటు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

'గౌడ బంధు' ప్రకటించాలి

వీణవంక: ప్రతి గౌడ కుటుంబాన్ని ఆదుకునేందుకు గౌడబంధు పథకం ప్రకటించాలని సర్వాయి పాపన్న మండల అధ్యక్షుడు దొమ్మాటి రాజమల్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రతి గౌడ కుటుంబానికి రూ.10లక్షల బీమా ప్రకటించాలని కోరారు. రాజారాం గౌడ్, శ్రీనివాస్, అనిల్, నరేశ్‌గౌడ్, సదానందం, వీరేశం, శ్రీనివాస్ గౌడ్, పాపగౌడ్, చేపూరి మొగిళి, ఎల్లాగౌడ్ తదితరులున్నారు.

- పచ్చిరొట్ట

విత్తనాలు పంపిణీ

చొప్పదండి : తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, యూఎస్ఏ, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రుక్మాపూర్‌లో గురువారం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా సంస్థల సభ్యులు పాల్గొన్నారు